S K R GOVERNMENT DEGREE COLLEGE (WOMEN)

RAJAMAHENDRAVARAM

Re-Accredited at B+ Grade by NAAC- Affiliated to Adikavi Nannaya University

# NATIONAL SERVICE SCHEME ACTIVITIES

# 2022-23

**WORLD ENVIRONMENT DAY**

The NSS Units I,II,III of SKR College For Women, RJY celebrated World Environment Day on 05-06-2022. In this context about 85 NSS Volunteers Planted Saplings in the College to make the Campus a green lust.



## YOGA DAY

On the occasion of International Yoga Day NSS units-I,II,III organized Yoga session to the degree students with the eminent Yoga trainee Smt.P.Ananthalakshmi on 21-6-22.



## కందుకూరి రాజ్యలక్ష్మి కళాశాలలో ' యోగా డే ' ప్రక్రియలు


ప్రకాష్‌నగర్: "8వ అంతర్జాతీయ యోగా దినోత్సవం" సందర్భంగా, శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి స్త్రీల కళాశాలలో, ఎన్.ఎస్.ఎస్, వై.ఆర్.సి., ఐ.క్యు.ఎ.సి. ఆధ్వరయంలో 'యోగా డే' అత్యుత్సాహంగా నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవ కుమారిగారు సభనుద్దేశించి, 'యోగా' యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, "గత రెండేళ్లలో ప్రపంచాన్ని వణికించిన కరోనా నేపథ్యంలో ప్రతి మనిషిలో రోగనిరోధక శక్తి ప్రాముఖ్యత తెలిసి వచ్చిందనీ, దానిలో భాగంగా, అత్యుత్తమ వ్యాయామాల్లో 'యోగా' ప్రథమ స్థానంలో ప్రపంచవ్యాప్తంగా, ఎంతో ఆదరణ పొందిందనీ, 'యోగా' శరీరంపై మాత్రమే కాకుండా, మెదడు మరియు ఆత్మలపై కూడ మంచి ప్రభావం చూపిస్తుందనీ, వృద్ధాప్యంలోనూ కీళ్ళనొప్పులు, నిద్రలేమి, షుగర్ వ్యాధులను తరిమి కొడుతుందని, ముఖ్యంగా విద్యార్థులలో మతిమరుపును పొగొట్టి, ఏకాగ్రతను పెంచుతుందనీ, గుండె, జీర్ణక్రియను రక్షిస్తుందని, శ్రద్ధగా ప్రతి నిత్యం అభ్యాసం చేయాలని" వివరించారు. అనంతరం 'యోగా' నేర్పించుటకు విచ్చేసిన 'యోగా ట్రైనర్ ' శ్రీమతి పి. అనంతలక్ష్మి, శశాంక, బటర్ ఫ్లై, వృక్షాసనాలు, వంటి ముఖ్యమైనవి, బస్త్రికా, భ్రామరి, ప్రాణాయామములు ఏవి ఎన్నిసార్లు చెయ్యాలో చక్కగా వివరిస్తూ ఆసనాలు చెయిచడమే కాకుండా, ఓంకారం చేసే విధానం నేర్పడంతో సాముహిక ప్రణవనాదంతో సదస్సుప్రాంగణమంతా ప్రతిధ్వనించి, అందరూ మానసిక ప్రశాంతత పొందిన అనుభూతిని వర్ణించారు. మహిళలు బాధ్యతగల గృహిణిగా సమాజంలో ఉద్యోగినులుగా తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు, శారీరిక మానసిక ఆరోగ్యం చాలాముఖ్యం అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్నంతా కళాశాల ఎన్.ఎస్.ఎస్., యూత్ రెడ్ క్రాస్ అధికారులు వి.ఉమాజ్యోతి, కె.చిన్నిబాబు, ఎం.కాస్మా, ఎడ్వైజరీ మెంబర్స్ జె.ఠాగూర్, కె.సావిత్రి నిర్వహించారు.



**SWATCH BHARATH**

In connection, to Ek Kadam Swachhata ki ore- the NSS volunteers of NSS unit-I,II,III actively participated in the Swatch Bharath programme conducted on 07-07-2022 to make the campus free from solid and other waste materials.



**AZADI KA AMRIT MAHOTSAV**

S.K.R College For Women, Rajamahendravaram celebrated 75 years of India's Independence from 01-08-2022 to 14-08-2022 to pay homage to the India's freedom fighters. The College conducted various programmes including rally, patriotic songs, role play , elocution, essay writing competitions









# మహిళా స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి




ఫ్రీడమ్ పార్కులో కళాశాల విద్యార్థినులతో హితకారిణి సమాజం ట్రస్టు సభ్యులు

ప్రకాశ్‌నగర్ (రాజమహేంద్రవరం) ఆగస్టు 7: ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం లో భాగంగా ఆదివారం శ్రీ కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల, హితకారిణి సమాజం ట్రస్టు ఆధ్వర్యంలో కోటిపల్లి బస్టాండ్ వద్ద ఫ్రీడం పార్కును సందర్శించి మహిళా స్వతంత్ర సమరయోధుల విగ్రహాలకు పూలమాలలు వేసి స్వతంత్ర్య సంగ్రామంలో వారి భాగస్వామ్యాన్ని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.రాఘవకుమారి హితకారిణి సమాజం ట్రస్టు చైర్‌పర్సన్ కాశిబాలమునికుమారి, ట్రస్టు సభ్యులు, ఎన్‌సీసీ ఆఫీసర్ మేజర్ బి.కళ్యాణి, ఎన్‌సీసీ క్యాడెట్స్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

**BLOOD DONATION CAMP**

To fulfil the motto -TO SAVE THE LIVES- The NSS units-I,II,III of S.K.R Government Degree College(W), under the able guidance of Dr.P.Raghava Kumari,Principal, S.K.R Government Degree College(W),RJYconducted Blood donation camp in collaboration with Government hospital, Rajamahendravaram on 17-9-22 and provided safe and sustainable blood to the blood banks.









# రక్తదానంతో ప్రాణదాతలు కండి

- యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలి
- జిల్లా కలెక్టర్ మాధవీలత వెల్లడి



రక్తదాన శిబిరంలో పాల్గొన్న కలెక్టర్ మాధవీలత, ఎమ్మెల్యేలు రాజా, భవానీ తదితరులు

**సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం):** రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చని, దీనికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పిలుపునిచ్చారు. శనివారం రాజమహేంద్రవరం ఎస్కేవీటీ కళాశాల ప్రాంగణంలో జాతీయ స్థాయి రక్తదాన దినోత్సవాన్ని ఆమె ప్రారంభించారు. కళాశాల ఆవరణలోని కందుకూరి వీరేశలింగం పంతులు, రాజ్యలక్ష్మి దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రక్తదాన దినోత్సవాలను జిల్లా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆరుచోట్ల, బ్లడ్ బ్యాంకుల సారథ్యంలో రెండు చోట్ల నిర్వహిస్తున్నామన్నారు. రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు. పెద్దఎత్తున యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు. 'నేనే కాదు.. నువ్వు' అనే నినాదంతో బ్లడ్ డొనేషన్ క్యాంపులను నిర్వహిస్తున్నామని మాధవీలత పేర్కొన్నారు.

**అపోహలు వీడి రండి..**

అపోహలు వీడి రక్తదానం చేసేందుకు అంతా ముందుకు రావాలని రాజానగరం ఎమ్మెల్యే, జిల్లా వైఎస్సార్ సీపీ తూర్పుగోదావరి అధ్యక్షుడు జక్కంపూడి రాజా పిలుపునిచ్చారు. యువత భాగస్వాములు కావడం ద్వారా బాధితుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చన్నారు. దీనిపై జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలు, శస్త్రచికిత్సలు జరిగినప్పుడు రక్తం ఎంతో అవసరమవుతుందని, రక్తదానం చేయడం ద్వారా బాధిత కుటుంబాల్లో సంతోషం నింపవచ్చన్నారు. డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ, రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎన్.వసుంధర, కళాశాల ప్రిన్సిపాల్ పి.రాఘవకుమారి, డాక్టర్ పి.లక్ష్మీదేవి, మనోజ్‌బాబు, ఎస్కేవీటీ, ఇతర కళాశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు

**శిబిరాలు ఎక్కడెక్కడంటే..**

రాజమహేంద్రవరం జిల్లా ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో శనివారం ఎస్కేవీటీ కళాశాలలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ నెల 20న జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్, 22న ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో గైట్ ఇంజినీరింగ్ కళాశాలలో, 24న ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో గోపాలపురం సీహెచ్‌సీలో, 28న అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రిలో, అక్టోబర్ 1న గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

**NSS DAY**

On the occassion of NSS foundation day the NSS units-I,II,III planted saplings in the College campus on 24-09-2022






## కందుకూరి రాజ్యలక్ష్మీ ప్రభుత్వ మహిళా
## కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ దినోత్సవం

రాజమహేంద్రవరం, సెప్టెంబరు 26, ఈవేళ న్యూస్: నగరంలోని శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ మార్గదర్శకత్వంలో ఎన్ఎస్ఎస్ మూడు యూనిట్ల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం డే నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీ రాఘవ కుమారి మాట్లాడుతూ స్వాతంత్ర్యం తర్వాత సర్వేపల్లి రాధాకృష్ణన్ నేతృత్వంలో యూజీసీ విద్యాసంస్థలలో స్వచ్ఛంద జాతీయ సేవ అమలు చేయాలని చేసిన సూచన మేరకు 1958లో ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ముఖ్యమంత్రులందరికీ గ్రాడ్యుయేషన్ కు అవసరమైన సామాజిక అవగాహన పెంపొందించేలా సమగ్ర ప్రణాళికను రూపొందించమని ఆదేశించిన ఫలితంగా ఏర్పడినదే ఈ జాతీయ సేవా పథకమని వివరించారు. ఈకార్యక్రమాల్లో బాపు, స్వామి వివేకానంద, మదర్ థెరెస్సా లను ఆదర్శంగా తీసుకుని ఉత్సాహంగా పాల్గొని ఉత్తమ పౌరులుగా మసలుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల రెండవ యూనిట్ ప్రోగ్రాం అధికారిని వి. ఉమాజ్యోతి ఎన్ఎస్ఎస్ చిహ్నమైన చక్రం సేవ జీవితంలో ముందుకేగమని సూచిస్తుందని, చిహ్నంలోని ఎరుపురంగు స్వచ్ఛందంగా చురుకుగా సేవచేసే యువ రక్తానికి సూచికని, నేవీబ్లూ కలర్ విశ్వాసాన్ని సూచిస్తుందని చెప్పారు. విశ్వంలో ఎక్కడ ఎవరికి ఎప్పుడు అవసరమైనా సహాయాన్ని అందించడానికి ప్రతీక అన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలోని సైన్స్ ప్రయోగశాల, ఆర్ట్స్ బ్లాక్ వద్ద పరమ ఔషధ గుణములు కలిగిన తులసి మొక్కలను ఎన్ఎస్-ఎస్ అధికారులు వి. ఉమజ్యోతి, ఎం కాస్మ, ఎం.వెంకాయమ్మ (హిస్టరీ), ఇ.కీర్తి, విజయలక్ష్మి, కె.వీరలక్ష్మి, వై. సుధారాణి, ప్రసన్న, రమాదేవి, దివ్య, ప్రియాంక, శ్రీదేవి, కె.చిన్నిబాబు, జె.ఆర్.టాగోర్, వాలంటీర్లు నాటారు.

**GANDHI JAYANTHI CELEBRATIONS**

On the occasion of GANDHI JAYANTHI on 2-10-22 Dr.P.Raghava Kumari, Principal, S.K.R Government Degree College(W) and the NSS units-I,II,III garlanded the statue of Mahatma Gandhi ji. In this context essay writing competition were conducted to the students.



**Dr.A.P.J. ABDUL KALAM BIRTHDAY CELEBRATIONS**

On the occasion of DR.A.P.J.ABDUL KALAM BIRTHDAY on 15-10-2022 Dr.Ch.Krishna, Special Officer, Dr,P.Raghava Kumari ,Principal, S.K.R Government Degree College(W) and NSS units-I,II,III PO's honoured the photo of DR.A.P.J.ABDUL KALAM by garlanding. In this context the NSS units conducted elocution to the Degree students.




## శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో అబ్దుల్ కలాం జన్మదిన మహోత్సవం

రాజమండ్రి: శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఏపీజే అబ్దుల్ కలాం పుట్టినరోజు ఘనంగా ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ వారిచే నిర్వహించబడినది.ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు ఎలోక్యూషన్ కండక్ట్ చేయడం జరిగింది.

దీనిలో అనేక మంది విద్యార్థినులు పాల్గొనగా వారిలో నుండి కొంతమందిని సెలెక్ట్ చేసి బహుమతులను కళాశాల ప్రత్యేక అధికారి మరియు ఆర్ జె డి సిహెచ్ కృష్ణ గారు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవ కుమారి చేతులమీదగా బహుమతులను అందించారు. ప్రత్యేకాధికారి, ఇంగ్లీష్ డిపార్ట్ మెంట్ వారిని,విద్యార్థినులను అభినందిస్తూ " ఇటువంటి బెస్ట్ ప్రాక్టీసెస్ విద్యార్థినుల భవిష్యత్ ను ఉన్నతంగా రూపుదిద్దుతాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి



మాట్లాడుతూ అబ్దుల్ కలాం గారి జీవితాన్ని ఆయన అంచెలంచెలుగా ఎదిగిన పోరాట పటిమను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ బి. అనూరాధ సూర్యకుమారి, పి ఎస్ ఎస్ ఎన్ దుర్గా ప్రసాద్,చిన్నిబాబు, జె ఆర్ ఠాగూర్,బి. జానకి మరియు ఎన్ ఎస్ ఎస్ అధికారులు వి.ఉమాజ్యోతి, ఎం.కాస్మ, ఇ. కీర్తి పాల్గొన్నారు.

**CLEAN AND GREEN PROGRAMME**

The NSS volunteers of NSS unit-I,II,III rendered their services on19-10-2022 to make the campus clean and green








**DEEKSHARAMBH**

In connection to Deeksharambh Programme, the NSS Unit-I,II,III PO's conducted an interactive session on 7-11-2022 to the I Degree students to develop social and civic Responsibilities in them.






## శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో కొనసాగుతున్న దీక్షారంభ్

రాజమహేంద్రవరం: డిగ్రీ ప్రథమ సెమిస్టర్ విద్యార్థినులకు దీక్షారంభ్ కార్యక్రమాలలో భాగంగా శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవకుమారి ఆదేశానుసారం జాతీయ సేవా పథకంపై అవగాహన సదస్సు జరిగింది. సభలో పాల్గొన్న ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ బి.విజయ భారతలక్ష్మి "ఎన్ఎస్ఎస్ శిబిరాలకు హాజరవుతూ,ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవకాశాలను సద్వినియోగపరచుకోవాలని సందేశం ఇచ్చారు." ఎన్ఎస్ఎస్ అధికారిని బి.ఉమాజ్యోతి క్రొత్త విద్యార్థులను ఉద్దేశించి ఎన్ఎస్ఎస్ లక్ష్యాలు,ఆశయాలు, చేపట్టవలసిన కార్యక్రమాలు వివిధ రకములైన క్యాంపుల ద్వారా దేశ విదేశాల సంస్కృతి సాంప్రదాయాలను ఆకలింపు చేసుకునే అవకాశం దొరుకుతుందని వివరించారు. మాజీ అధికారిని డివికేఎస్ లక్ష్మి ప్రస్తుత స్త్రీ సమస్యల నేపథ్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టమని సందేశం ఇచ్చారు. ఈ సభకు హాజరైన ఎన్ఎస్ఎస్ సలహా సంఘం సభ్యులు ఎం.కాస్మా ఇ. కీర్తి,వెంకాయమ్మ,ప్రియాంక,చిన్నిబాబు,ఠాగూర్, విజయలక్ష్మి, ప్రసన్న,స్వాతి, దివ్య,దేవి,ఎన్ఎస్ఎస్ నియమావళిని తెలియజేశారు.

To Fulfil the Motto of Selfless service NSS Unit-I,II,III PO's distributed stationery and fruits to the Orphans on 14-11-2022.






**REGISTRATION PROGRAMME FOR NEW VOTERS**

The NSS units-I,II,III PO'S and volunteers rendered their services in the registration of New voters for elections on 24- 11-2022 in collaboration with Rajendranagar Sachivalayam.






## AIDS DAY RALLY

To create general awareness to the public on AIDS a rally was conducted by the NSS units-I,II,III with NSS volunteers on 01-12-2022






### ఎస్‌కెఆర్‌లో వరల్డ్ ఎయిడ్స్ డే

జన ప్రతిధ్వని / రాజమహేంద్రవరం

శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం మరియు జువాలజీ విభాగం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత ఎయిడ్స్ నివారణ పై కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవకుమారి ప్లెడ్జ్ చెప్పించారు. అనంతరం బారీ ర్యాలీ ప్రారంభించగా 500 మంది రెడ్ క్రాస్ వలంటీర్లు సామాన్య ప్రజానీకానికి ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగిస్తూ పరీక్ష చేయించుకోండి మౌనం వీడండి నిజం తెలుసుకోండి,నిరోధం కంటే నివారణ ఉత్తమమని పలు నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం వ్యాసరచన, వాగ్వివాదం,పెయింటింగ్ పోటీలు నిర్వహించారని యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ వి.ఉమా జ్యోతి తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ యూత్ రెడ్ క్రాస్ సభ్యులు బి.చంటమ్మ,ఎం కాస్మా పి.విజయలక్ష్మి,కె.చిన్ని బాబు ఎన్ఎస్ఎస్ పిఓలు ఎం. వెంకాయమ్మ,ఇ.కీర్తి, హిందీ విభాగాధిపతి డాక్టర్ కె.నీరజ మరియు జువాలజీ విభాగాధిపతి ప్రియాంక, అధ్యాపకులు దివ్య, డాక్టర్ పి.దీపిక,దివ్య మరియు వీరలక్ష్మి పాల్గొన్నారు.భారీ ర్యాలీ నిర్వహించిన ఎన్ఎస్ఎస్,యూత్ రెడ్ క్రాస్ మరియు యూత్ రెడ్ రిబ్బన్ మరియు జువాలజీ విభాగం వారిని కళాశాల ప్రత్యేక అధికారి డాక్టర్ సిహెచ్ కృష్ణ గారు అభినందించారు.

**PLANTATION**

The NSS units-I,II,III PO's and volunteers rendered their services in planting the saplings on 30-01-2023 at Nandham Ganni Raju Junction to make pollution free Rajamahendravaram.





**CANCER AWARENESS WALK**

NSS volunteers of SKR Government Degree College (W),Rajamahendravaram participated in the Cancer Awareness Walk organized by Delta Hospitals, Rajamahendravaram on 7-2-2023.












**CLEAN AND GREEN PROGRAMME**

The NSS volunteers of NSS unit-I,II, III actively participated in the clean and green programme conducted on15-02-2023 to make the campus clean and hygiene.






Over 110 volunteers of NSS Units I, II, III of SKR Government Degree College (W) rendered their services at various events of GODAVARI BALOSTHSAVAM organised at SKVT Government Degree Collage, Rajamahendravaram on 25-02-2023 and 26-02-2023.











The organizers of Godavari Balosthsavam felicitated Dr.P.Raghava Kumari, Principal SKR Government Degree College (W) for her support to make the 2 days ( 25-02-2023 & 26-02-2023) Godavari Balosthsvaram event a grand success.







**NATIONAL SCIENCE DAY CELEBRATIONS**

**(FORENOON SESSION)**

As a part of Science Day Celebrations, the NSS Unit I, II, III of SKR Government Degree College (W) Conducted free ECG, BP, GRBS tests for the students, teaching and non-teaching staff in collaboration with Delta Hospital on 28-2-2023 at 11:00 AM.













## శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నేషనల్ సైన్స్ డే



రాజమహేంద్రవరం: శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నేషనల్ సైన్స్ డే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. సైన్స్ డే లో భాగంగా డెల్టా హాస్పిటల్స్ వారు ఉచితంగా నిర్వహించిన వైద్య పరీక్షలలో బిపి,షుగర్,ఈసీజీ పరీక్షలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవకుమారి గారి చేతుల మీదుగా ప్రారంభించి మాట్లాడుతూ మానసికఒత్తిడి నుండి తననుతాను కాపాడుకొనడమే మంచి ఆరోగ్య లక్షణమని తెలియజేశారు. డాక్టర్ ఎమ్.రాజ్యలక్ష్మి (న్యూరో ఫిజీషియన్) మాట్లాడుతూ పోస్ట్ కోవిడ్ లక్షణాలు వాటిని ఎలా అధిగమించాలో ఎలాంటి ఆరోగ్య సూత్రాలను పాటించాలో తెలియజేశారు.

డాక్టర్ శివాని, డాక్టర్ దుర్గాప్రసాద్, ఆర్ క్రానిత్ కుమార్ (జనరల్ మేనేజర్ అండ్ ఆపరేషన్), జి శివప్రసాద్(యాక్టివిటీస్ మేనేజర్), ఎన్ఎస్ఎస్ అధికారులు ఎమ్. కాస్మా,కె.వీరలక్ష్మి,పి.శ్రీదేవి మెంబెర్స్ వెంకాయమ్మ, విజయలక్ష్మి,చిన్నిబాబు, ఠాగూర్, దేవి పాల్గొన్నారు.






**NATIONAL SCIENCE DAY CELEBRATIONS**

**(AFTERNOON SESSION)**

In connection with National Science Day NSS unit I, II, III of SKR Government Degree College for Women conduct a seminar to the Degree students by the eminent resource person Dr.M.Rajyalakshmi, Neuro physician of Delta Hospitals on 28-2-2023 at 3:00 PM in the RUSA building.












**WOMEN'S DAY CELEBRATIONS**

The NSS volunteer K.Bhuvaneswari of III B.Sc (M.S.Cs) participated in the Republic Day parade, Delhi on26-1-2023. To honour the services of K.Bhuvaneswari, Dr.P.Raghava Kumari , Principal, SK,R Government Degree College(W) and the NSS units felicitated her on the occasion of International Women's day on 8-3-2023.



**NUTRITIONAL AND FITNESS AWARENESS PROGRAMME**

The NSS units-I,II,III Po's conducted awareness programme on the Nutritional value of various fruits and Yoga in maintaining fitness to the Staff and Degree students on 21-4-23.






**Dr.B.R AMBEDKAR JAYANTHI**

On the occasion of 132th Dr.B.R Ambedkar Jayanthi bvDr.P.Raghava Kumari, Principal, S.K.R College For Women, Rajamahendravaram and the NSS units-I,II,III garlanded the Photo of Dr.B.R Ambedkar on 14-4-23.






# శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

రాజమహేంద్రవరం: శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవ కుమారి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుట్టినరోజును సమానత్వ దినోత్సవంగా పిలుస్తారని,స్వతంత్ర భారతావనిలో మానవ హక్కుల కోసం పోరాడిన యోధుడిగా అందరి మనసులో చిరస్థాయిగా నిలిచిపోయారని,ఆయన ప్రపంచ మేధావిగా కొనియాడ పడుతున్నారని,ఒక భారతీయ న్యాయ నిపుణుడిగా, ఆర్థికవేత్తగా సంఘసంస్కర్తగా మరియు న్యాయశాఖ మంత్రిగా ఎనలేని సేవలు అందించారని కాంచే విశ్వవిద్యాలయంలో ఎల్ఫిన్ స్టోన్ కళాశాల నుండి పట్టభద్రుడయ్యారని కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో అర్థశాస్త్రాన్ని అభ్యసించి వరుసగా 1923,1927లో డాక్టరేట్స్ అందుకున్నారని 1990లో ఆయన మరణాంతరం భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ప్రదానం చేయబడిందని రాష్ట్రపతి, ప్రధానమంత్రి మరియు ప్రధాన రాజకీయ పార్టీలు న్యూఢిల్లీలోని భారత పార్లమెంటు వద్ద అంబేద్కర్ జయంతిని నిర్వహించడంఆనవాయితీ. సుమారు 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో సహితం అంబేద్కర్ జయంతిని సెలవుదినంగా ప్రకటించబడిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు మరియు సభ్యులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్,అధికారులు, సభ్యులు మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని కళాశాల ప్రత్యేక అధికారి డాక్టర్ సిహెచ్ కృష్ణ అభినందించారు.